RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 74 | పేజీలు : 4 | మంగళవారం 15 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

- గుండెపోటుతో ఆళ్ల నాని మృతి
- 1969లో ఏలూరులో జన్మించిన ఆళ్ల నాని
- గత ఏడాది వైసీపీని వీడి టీడీపీలో చేరిన నాని



ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

కాంగ్రెస్ ఓటమి ఖాయం

- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ

ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్

- కఠిన చర్యలకు ఆదేశం
- ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని కోచింగ్ సెంటర్లపై ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ



అమరావతి

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాల యాజమాన్యాలు తమ స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతపై ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాలలో పాల్గొనేలా చేస్తున్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దేశిత మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రల్లోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిం చింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.

పార్టీ హద్దులు దాటితే

ఎవరిపైనైనా చర్యలు తప్పవు



- కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,: మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి
- సీఎం రేవంత్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని వ్యాఖ్య
- ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి
- పార్టీ సమస్యలను అంతర్గత వేదికల్లోనే చర్చించాలని సూచన

హైదరాబాద్

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో - మిగతా3లో



కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ జీవో జారీ

- నటి కాదంబరి జెత్వానీ కేసులో నిబంధనలు ఉల్లంఘించారంటూ ఆరోపణలు
- 2024 సెప్టెంబర్‌లో కాంతి రాణా, విశాల్ గున్నీలపై సస్పెన్షన్ వేటు
- తాజాగా జీవో విడుదల చేసిన ప్రభుత్వం

దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ చేయండి

- జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్
- దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్
- యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి
- ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య
- తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి



యూపీఐపై ఛార్జీలు విధిస్తే భారత్‌లో మళ్లీ క్యాష్ వినియోగం పెరుగుతుంది

- యూపీఐపై ఛార్జీలను వ్యతిరేకించిన అమ్నీర్ గ్రోవర్
- ఛార్జీలు విధిస్తే ప్రజలు నగదు వైపు మళ్లే అవకాశం ఉందని వ్యాఖ్య
- రూ.2,000 దాటిన లావాదేవీలపై స్పష్టత లేదని వెల్లడి
- యూపీఐ లావాదేవీల విలువలో 66 శాతం పెద్ద ట్రాన్సాక్షన్సే ఉన్నాయి
- ఎండీఆర్ భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపొచ్చని అంచనా

అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం

- ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-ఎతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- గ్లోబల్ సమిట్‌కు హాజరుకావాలని ఆయన్ను సీఎం ఆహ్వానం
- 'వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగాఖాన్ ఫౌండేషన్‌ది అత్యంత కీలకపాత్ర.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నాం



హైదరాబాద్

తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగాఖాన్-ఎతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. గ్లోబల్ సమిట్‌కు హాజరుకావాలని ఆయన్ను సీఎం ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవముందని చెప్పారు. "వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగాఖాన్ ఫౌండేషన్‌ది అత్యంత కీలకపాత్ర. ఫౌండేషన్ సాయంతో మండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించుకున్నాం. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నాం. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమిట్ నిర్వహిస్తున్నాం. 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారు"అని సీఎం తెలిపారు.



ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం..

నిందితులను అరెస్ట్ చేయొద్దు

- ఎర్రవల్లి కేసులో నిందితుల అరెస్టుపై హైకోర్టు బ్రేక్
- నిందితులకు నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేయాలని ఆదేశం
- ఏడేళ్లలోపు శిక్ష వర్తించే కేసులపై పోలీసులను నిలదీసిన కోర్టు
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలని స్పష్టీకరణ
- అరెస్టులపై పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు

మంగళవారం 15 సెప్టెంబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

గడువు ముగుస్తోంది...
ధ్రువీకరణ కరువైంది

8 గ్రామాలకు లేని వీఆర్వోలు.. పెండింగ్ లో క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు





చెప్పింది వినింది... చేయాల్సిన వాళ్లకు చెప్పింది..!!

పెనుకొండ: సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంత్రం.

పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు సవితమ్మ ప్రజా వినతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి తమ సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు అందజేసిన వినతిపత్రాలను మంత్రి సవితమ్మ గారు స్వయంగా స్వీకరించి, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విని వివరాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, భూ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు తెలిపిన సమస్యలపై సంబంధిత అధికారులతో మంత్రి అక్కడికక్కడే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అర్హులైన - మిగతా3లో

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
మంత్రి క్యాంప్ కార్యాలయంలో....సవితమ్మ.









అక్రమ శ్యాండుకు పైపు లైన్లు,.....
వ్యవసాయ బోర్లు డోంట్ కేర్..!!

.....పైపు లైన్లు కుడా తోడేస్తున్నారు అని రైతు మాజీ సర్పంచ్ ఆగ్రహం.

నాతో పాటు మరో ఎనిమిది బోర్లు వేసుకొని దాధాపు.... 30కు పైగా ఎకరాల్లో వ్యవసాయము.

వ్యవసాయం ను నాశనము చేస్తున్న అక్రమ ఇసుకా సురులు.

చర్యలు తీసుకోక పోతే ఆత్మహత్యలే శరణ్యము మాజీ సర్పంచ్, తోటి రైతులు.



రొద్దం సెప్టెంబర్ 14(సీమవార్త)సాయంత్రం.

మండలములోని పీ. కొత్తపల్లి గ్రామానికి సమీపములో ఉన్న పెన్నానది లో అక్రమ శ్యాండుకు అడ్డు అదుపు లేకుండా అనుమతులు లేకున్నా అధికారుల కను సైగల్లో అక్రమంగా తరీలిపోతున్నదని పీ. కొత్తపల్లి మాజీ సర్పంచ్ జీ. వెంకటరమణ ప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులకు ఎన్నీ సార్లు పిర్యాదు, ఎలాంటి స్పందన లేకపోయింది అని ఆయన అన్నారు. నకలీ అనుమతి పేపర్స్ పట్టుకుని ప్రతి రోజు వందల ట్రాక్టర్ల ఇసుక తరిలిపోతున్న మామూలు ఇచ్చుకో సైలెంటుగా వెళ్ళిపో అన్న చందంగా వ్యాపారము జరుగుతున్నది అని ఆయన విమర్శించారు. వరిజనల్ గా అనుమతులు ఉంటే మండల యస్ ఐ వస్తే ఎందుకు పొలాల్లో ట్రాక్టర్స్ ని దాచిపెట్టి ఇస్ఫర్మార్లు అంటే పీసీ ల ధ్వారా తెలుసుకొని బయలు దేరడం ఏంటి అని మాజీ సర్పంచ్ వెంకటరమణ ప్ప ప్రశ్నిస్తున్నారు.అధికారులకు, ఇసుకాసురులు రైతులంటే అలుసుగా ఉందని రైతు అంటే దేశానికే వెన్నెముక లాంటి వాడు అని అధికారులకు తెలియదా అని అధికారులపై ఆయన ఏద్దేవా చేశారు. అమాయకుల లాంటి రైతులకు బోర్లు దగ్గర ఇసుకను తోడేస్తే బోర్లు పరిస్థితి ఏంటి అని వారికి తెలియదా, పైపు లైన్లు పగిలిపోతే పంటల కు సాగు నీరు కదులుతుందా అని ఇసుక ట్రాక్టర్స్ వాళ్లకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు.ఇసుక ను అక్రమంగా తరిలించి చాలా బోర్లు లో నీళ్లు లేక రైతులు వలసలు వెళ్లే పరిస్థితి నెలకొంటున్నదని ఈ దందాధారులకు తెలియదా అని మాజీ సర్పంచ్ వెంకటరమణ ప్ప మండిపడ్డారు.గత మూడు నెలల క్రితం జిల్లా యస్పి వచ్చి పరిగి మండలము, రొద్దం మండలము లోని పెన్నానది లోకి వెళ్లి ఇసుకను పరిశీలించి మండల యస్ ఐ లకు కొన్ని సూచనలు కుడా తెలియ జేసినట్లు ప్రతి గ్రామము లో ప్రతి - మిగతా3లో

సామాన్య భక్తుడిగా
గణేశుని సేవలో..
పోలీస్ బాస్..!!

....నిరాడంబరంగా నేలపై కూర్చుని ప్రత్యేక పూజలు

....ప్రజలకు సూచనలు సిబ్బందికి ఆదేశాలు..

.....ప్రశాంతంగా వేడుకలు జరుపుకుందాం.....ప్రజలకు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..

రామగిరి ప్రాంతాలలో వినాయక మండపాలు, నిమజ్జన ప్రాంతాల పరిశీలన.





ధర్మవరం సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంత్రం

సామాన్య భక్తుడిగా గణనాథుని సేవలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ భక్తులతో మమేకమయ్యారు. వివిధ ప్రాంతాలలో వినాయక మండపాలను భక్తిశ్రద్ధలతో సందర్శించారు. సామాన్య భక్తుడిలా నిరాడంబరంగా నేలపై కూర్చుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలు నిర్వహిస్తున్న ధర్మవరం, రామగిరి సర్కిల్ - మిగతా3లో



సామాన్య భక్తుడిగా గణేశుని సేవలో.. పోలీస్ బాస్..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతాల్లో ఎస్పీ పర్యటించారు.

పోలీసు బందోబస్తు, విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సోమవారం సాయంత్రం పర్యటించి పరిశీలించారు. జిల్లా ఎస్పీ గారు, డీఎస్పీతో కలిసి . పురం, ఎల్.పి. సర్కిల్ పరిధిలోని వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సోదరభావంతో పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నిర్వాహకులకు, యువతకు సూచించారు.అనంతరం ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మండపాల నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎలాంటి గొడవలు లేకుండా వేడుకలు, నిమజ్జన కార్యక్రమాన్ని స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని, అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేసి ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని, మద్యం సేవించి అవాంఛనీయ చర్యలకు పాల్పడకూడదని సూచించారు. బందోబస్తు దృష్ట్యా శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేలా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సమయంలో విగ్రహాలు ఒక క్రమ పద్ధతిలో తీసుకురావాలన్నారు. ఈ వేడుకలు సజావుగా



జరిగేందుకు పోలీసు శాఖకు నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.

ధర్మవరం చెరువులో విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని ఎస్పీ గారు పరిశీలించారు. బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ఊరేగింపుల సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలపై నిరంతర నిఘా ఉండేలా సీసీ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

రామగిరి సర్కిల్లో వేడుకల పరిశీలించిన ఎస్పీ...

అనంతరం రామగిరి సర్కిల్ పరిధిలోని కనగానపల్లి, తూముచెర్ల, తగరకుంట, మామిళ్లపల్లి గ్రామాల్లో జరుగుతున్న వినాయక చవితి వేడుకలలో పాల్గొన్నారు, ఓ సామాన్య భక్తుడిలా నిరాడంబరంగా నేలపైనే ప్రజలతో కలిసి మమేకమయ్యారు.

భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అందరూ కలిసికట్టుగా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటించాలి...

వినాయక చవితి వేడుకలు ప్రారంభం నుంచి విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసు శాఖ సూచించే భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ పర్యటనలో డీఎస్పీ బి.వి. జగన్నాథ్ రాజు, సీఐలు జయ నాయక్, మహమ్మద్ అలీ, ఎస్ఐలు ఇషాక్ భాష, రిజ్వాన్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉరుము, కొమ్ము కళాకారుల పెన్షన్ దరఖాస్తులను తిరస్కరించొద్దు

జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన మాల మహానాడు నాయకులు


స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్. మూర్తి డిమాండ్



పుట్టపర్తి, సెప్టెంబర్ 15 (సీమవార్త బ్యూరో) :ఉరుము, కొమ్ము కళాకారుల పెన్షన్ దరఖాస్తులను సచివాలయ స్థాయిలో తిరస్కరించొద్దని, అర్హులైన ప్రతి కళాకారుడికి పెన్షన్ అందేలా ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్. మూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో కళాకారుల ప్రతినిధులు మంగళవారం పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత ఐదు రోజులుగా కళాకారులు గ్రామ సచివాలయాల్లో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా, తమ వృత్తికి ప్రభుత్వ అనుమతి లేదంటూ స్వీకరించడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తరతరాలుగా సాంప్రదాయ కళా వృత్తిని కొనసాగిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, దేవాలయ ఉత్సవాలు, జాతరల్లో కీలక పాత్ర పోషిస్తున్నామని, ఎటువంటి అధికారిక ఉత్తర్వు చూపకుండా తిరస్కరించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుత నిబంధనల్లో స్పష్టత లేకపోవడంతో జిల్లా స్థాయిలో నేరుగా పెన్షన్ మంజూరు చేయడం సాధ్యం కాలేకపోతోందని తెలిపారు. అయితే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉన్నతాధికారులకు వెంటనే తెలియజేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. దరఖాస్తులను తిరస్కరించకుండా స్వీకరించి ఉన్నతాధికారులకు పంపించేలా ఆదేశాలు ఇవ్వాలని ఎం.ఎన్ మూర్తి డిమాండ్ చేశారు. కళాకారుల హక్కుల కోసం మాల మహానాడు నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు సోదనపల్లి రామాంజనేయులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర, ఉరుము కళాకారులు మేడాపురం సల్లప్ప, వెంకటంపల్లి వరప్రసాద్, వెంకటంపల్లి పక్కిరప్ప, ఒంటికొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నాయనిచెరువుపల్లిలో ఘనంగా వినాయక నిమర్జనం....

తనకల్లు, సెప్టెంబర్ 15సీమ వార్త సాయంత్రం న్యూస్ తనకల్లు మండల పరిధిలోని నయనిచెరువు పల్లి గ్రామంలో అంగరంగ వైభోగంగా నిమర్జనం జరగడం జరిగింది.గ్రామస్తులు అందరి సహాయ సహకారలతో వినాయక మండపం ఏపార్పాటు చేసి వినాయక చవితి పండుగ ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఉత్సవ కమిటీ నిర్వహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలతో కలసి చందాలు వసూలు చేసి అందరి సహాయ సహకారాలతో పండగ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందురు బెంగళూరు లో ఉంటారు పండుగకు వచ్చి అందురు ఉత్సహంగా జరుపుకొశీట మన్నారు గ్రామములో ఉన్న యువకులు, మహిళలు, పెద్దలు, పిల్లలు,వృద్దులు అందురు కలసి కోలాటం వేస్టు, రంగులు చల్లుకుంటూ,మంగళ వాయిధ్యాలతో నిమజ్జన కార్యక్రమం జరిగింది. లడ్డూ వేలంపాట నిర్వహించడం జరిగింది.బక్కసం ఈశ్వరయ్య 14000 రూపాయలకు పాడి లడ్డూని కైవసం చేసుకొని భక్తదులకు పంచడం జరిగింది.



ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా జేసీ అస్మిత్ రెడ్డి.. మంత్రి భరత్ తో కీలక చర్చలు

తాడిపత్రి , సెప్టెంబర్ 15 సాయంత్రం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు అనంతపురం జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం ఆత్మీయంగా సాగింది. ఆత్మీయ సమ్మేళనం ఇన్-చార్జి మంత్రి టీ.జీ. భరత్ అధ్యక్షతన జరిగిన ఈ విందులో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జిల్లాలో కూటమి బలోపేతంపై, తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై మంత్రి టీజీ భరత్ తో ప్రత్యేకంగా చర్చించారు. ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో అయన చూపిస్తున్న చొరవ, యంగ్ అండ్ డైనమిక్ లీడర్‌షిప్ పట్ల మంత్రి అభినందనలు తెలిపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు శ్రావణి శ్రీ, శ్రీ కాలవ శ్రీనివాసులు , గుమ్మనూరు జయరాం , శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.ల అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించేలా సమన్వయంతో పనిచేయాలని మంత్రి టీజీ భరత్ దిశానిర్దేశం చేశారు.



రాంపురం ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

భక్తిశ్రద్ధలతో విద్యార్థినులు జరుపుకున్న గణపతి ఉత్సవం

విఘ్నాలు తొలగించి విజ్ఞానం ప్రసాదించాలని ప్రత్యేక పూజలు చేసిన ఉపాధ్యాయినులు





పుట్టపర్తి, సెప్టెంబర్ 15 (సీమవార్త సాయంకాలం బ్యూరో) : "విద్యార్థినులు భక్తితో పాటు పర్యావరణ స్పృహను పెంపొందించుకోవాలి" అని ఉపాధ్యాయినులు పేర్కొన్నారు. పెనుకొండ మండలం రాంపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం వినాయక చవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా వినాయకుని మండపం ఏర్పాటు చేసి, వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పూలదండలు, మామిడి తోరణాలతో మండపాన్ని అందంగా అలంకరించారు. ఉదయం నుంచే ఉపాధ్యాయినులు, విద్యార్థినులు సంయుక్తంగా పాల్గొని గణపతికి షోడశోపచార పూజలు నిర్వహించారు. వినాయకుడికి ఇష్టమైన గరిక, ఉండ్రాళ్లు, కుడుములు, పండ్లు నైవేద్యంగా సమర్పించారు. విద్యార్థినులు "జై బోలో గణేష్ మహారాజ్ కీ" అంటూ భక్తి నినాదాలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు అన్ని విఘ్నాలు తొలగించి విజ్ఞానం, వివేకం, విజయం ప్రసాదిస్తాడని తెలిపారు. విద్యార్థినులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలనే సందేశాన్ని అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వినాయకుడికి సంబంధించిన భక్తి పాటలు, శ్లోకాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. చివరిగా ఉపాధ్యాయినులు విద్యార్థినులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కోలాహలంగా సాగింది.

తాగునీటి కోసం రోడ్డెక్కిన హెచ్ టి హళ్లి గ్రామ ప్రజలు





మడకశిర సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంకాలం

నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండల పరిధిలోని హెచ్ టి హళ్లి బిసి కాలనీ యందు గత రెండు సంవత్సరాల నుండి త్రాగునీటి కోసం త్రివ ఇబ్బందులు పడుతున్న పులుమార్లు అధికార దృష్టికి తీసుకో పోయిన కూడా స్పందించకపోవడంతో విధిలేని పరిస్థితిలో మంగళవారం ఉదయం 10 గంటలకు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి బంద్ చేపట్టారు . ఈ సందర్భంగా హిందూపురం టు సిర ఆర్టీసీ బస్సులు అడ్డగించి రస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సు నందు ముగ్గురు చిన్న పిల్లలు ఆసుపత్రి కోసం రావడంతో స్పందించిన హెచ్ టీ హళ్లి యువకులు ప్రత్యేకంగా రెండు కారు , ఒక బుల్లారా వాహనం ఏర్పాటు చేసి వారి గమ్యస్థానానికి పోవడానికి ఏర్పాటు చేసినారు. 12 గంటల అధికారులు వచ్చి స్థానిక రోళ్ల మండలం రక్షణ శాఖ అధికారి పంచాయతీ కార్యదర్శి స్థానిక నాయకుడు మాజీ పంచాయతీ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బి ఎన్ నారాయణప్ప సంఘటన స్థలానికి చేరుకొని నాలుగు రోజుల్లోగా గ్రామంలో ఉన్న కొత్త బోరుకు మోటర్ బిగించి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజల శాంతించారు ఈ కార్యక్రమానికి మాజీ వార్డ్ మెంబర్లు సలావుల, మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, శ్రీరంగప్ప, రామచంద్రప్ప, వెంకటరమణ ,శంకర్, పొగాకు రమేష్ శారదమ్మ, అనితమ్మ, రాజమ్మ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చెప్పింది వినింది... చేయాల్సిన వాళ్లకు చెప్పింది..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంపై నిరంతరం సమీక్ష చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేసేలా ఇటువంటి ప్రజా వినతుల కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు.

గడువు ముగుస్తోంది... ధ్రువీకరణ కరువైంది

తాడిపత్రి, సెప్టెంబర్ 15 సాయంత్రం: రేపటితో వృద్ధాప్యం, వితంతు, వికలాంగులు వంటి సామాజిక పింఛన్ల దరఖాస్తుకు ప్రభుత్వం విధించిన గడువు ముగుస్తుంది. దరఖాస్తులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు దరఖాస్తుదారులు వ్యయ ప్రయాసలకోర్చి సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. బాధితులకు ధ్రువీకరణ కరువు ఏర్పడుతోంది. తాడిపత్రి మండలంలో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్న పేదలు, వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండలంలోని వీరాపురం, హుసేన్ పురం, జంబులపాడు, చాలవారిపల్లి 4 గ్రామాలకు రెగ్యులర్ వీఆర్వోలను నియమించలేదు. మరో 4 గ్రామాలైన వంగానూరు, బొందలదిన్నె, వేంకటంపల్లి, సజ్జలదిన్నె గ్రామాలకు కేవలం ఇన్-చార్జి వీఆర్వోలతో నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరుకు ఈ నెల 6 నుండి 16 వరకు గడువు ఇవ్వగా, పెన్షన్ కు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయడంతో పేదలు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే గ్రామాల్లో వీఆర్వోలు లేకపోవడంతో వాటి ధ్రువీకరణ జరగక సర్టిఫికెట్లు పెండింగ్ లోనే ఉండిపోయాయి. రేపే ఆఖరి గడువు కావడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. "5 రోజుల నుండి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాము.. వీఆర్వో లేదని చెబుతున్నారు.. రేపే లాస్ట్ డేట్ అంటే మా పరిస్థితి ఏంటి?" అని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


తహసీల్దార్ వివరణ:


దీనిపై వివరణ కోసం తహసీల్దార్ ను సంప్రదించగా.. "సిబ్బంది తక్కువగా ఉన్నారు.. ప్రస్తుతం ఇన్-చార్జిలతో నెట్టు కొస్తున్నాము.వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు వీఆర్వోలను నియమించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అయినప్పటికీ గడువు ముగిసేలోపు సర్టిఫికెట్లను మంజూరు చేసి, పెన్షన్ గడువును పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ శ్యాండుకు పైపు లైన్లు,..... వ్యవసాయ బోర్లు డోంట్ కేర్..!!

-మొదటిపేజీ తరువాయి







ఇసుక ట్రాక్టర్ల ఓనర్లకు అందరికీ తెలుసు. అయినా కూడానిర్లక్ష్యం గా వారు అక్రమంగా ఇసుకను తరిలించడము మాత్రము మానుకోలేదని మాబోర్లు దగ్గర వేస్తే బోర్లు పరిస్థితి, పైపు లైను పరిస్థితి ఏంటి అని విచారిస్తే రైతుల మీదకే దౌ ర్జన్యంగా వస్తున్నారని సంబందిన అధికారులకు తెలిపిన ఫలితము లేదని మాజీ సర్పంచ్ వెంకటరమణ ప్ప ఆవేదన వ్యక్తము చేశారు ఇప్పటికయినా రెవిన్యూ అధికారులు, పోలీస్ శాఖా, మైనింగ్ అధికారులు స్పందించి రైతాంగానికు న్యాయము చేయాలని ఆయన వెంకటరమణ ప్ప, మరియు రైతులు కోరుచున్నారు.

రాంపురం ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఘనంగా హిందీ దినోత్సవం

హిందీ కేవలం భాష కాదు...భావాలకు అందమైన వ్యక్తీకరణ

జాతీయ సమగ్రతకు హిందీ దోహదం..విద్యార్థినులకు ఉపాధ్యాయినుల సూచన



పుట్టపర్తి, సెప్టెంబర్ 15 (సీమవార్త సాయంకాలం బ్యూరో) : పెనుకొండ మండలం రాంపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలలో హిందీ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను "హిందీ దివస్ సమారోహ్", "హిందీ హమారీ షాన్, హిందీ హమారీ పహచాన్" అనే నినాదాలతో అందంగా అలంకరించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యాయినులు మాట్లాడుతూ "హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదు, ఇది మన భావాలకు అందమైన వ్యక్తీకరణ" అని పేర్కొన్నారు. హిందీ సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, కబీర్, తులసీదాస్, ప్రేమ్‌చంద్ వంటి మహనీయులు హిందీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని తెలిపారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 14న దేశవ్యాప్తంగా హిందీ దివస్ జరుపుకుంటారని, 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీని దేవనాగరి లిపిలో కేంద్ర అధికార భాషగా స్వీకరించిందని గుర్తు చేశారు. విద్యార్థినులు హిందీ భాషను గౌరవించి నేర్చుకోవడం ద్వారా జాతీయ సమగ్రతకు దోహదం చేయాలని, హిందీ నేర్చుకోవడం వల్ల ఉపాధి అవకాశాలతో పాటు వివిధ రాష్ట్రాల సంస్కృతిని అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు హిందీలో వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొని, పద్యాలు, పాటలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. హిందీ భాష ప్రాముఖ్యతను తెలియజేసే నినాదాలు చేశారు. విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల, హిందీ విభాగం ఉపాధ్యాయినులు కేటీ శ్రీరంగమ్మ, ఎన్.సి సరళ, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

మంగళవారం 15
సెప్టెంబర్ 2026

వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చప్పిడి మహేష్ నాయుడు లి



టి సుండుపల్లి సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంత్రం వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పోచవాండ్లపల్లి,చెన్నంశెట్టిపల్లి, రాచంవాండ్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలకు టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరైన ఆయన స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం బండి నాగేంద్ర, చెన్నం శెట్టి వేములయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు చప్పిడి మహేష్ నాయుడును శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండుగగా వినాయక చవితి వేడుకలు ప్రారంభం

ప్రతి గ్రామంలోనూ వాడవాడలా వినాయకుని ప్రతిష్టాపన





అమరాపురం సెప్టెంబర్ 15 సీమవార్త సాయంత్రం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా వినాయకుని ప్రతిష్టాపన కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో హిందూ మహాగణపతి, పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో మహారాజా గణపతి, గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో గరుడ గణపతి ప్రతిష్టాపన కార్యక్రమాలను సోమవారం రాత్రి వినాయక చవితి సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ, పురోహితుల వినాయకుని వేదమంత్రాల సాక్షిగా వైభవంగా వేడుకలను ప్రారంభించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ వాడవాడలా వినాయకుని విగ్రహాలను ప్రతిష్టాపన చేసి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని పూజా వేడుకలను నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

ధర్మవరంలో వివిధ రూపాలలో దర్శనమిచ్చిన గణనాథుడు

ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 15 సీమవార్త సాయంకాలం : ధర్మవరంలో వినాయక చవితి సందర్భంగా వార్డుల్లో వివిధ రూపాలతో ఉన్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ధర్మవరంలో వివిధ రూపాలలో దర్శనమిచ్చిన విగ్నేశ్వరుడు. పట్టణంలోని తేరు బజార్, అంజిమాన్ సర్కిల్, కొత్తపేట లోను కోట,పలు ప్రాంతాల్లో భారీ గణనాథుల ప్రతిమలను నెలకొల్పారు. పట్టణంలోనితేరు బజార్లో ఉన్న ఆర్యవైశ్య కొత్త సత్రంలో మట్టి గణపతి ఆకట్టుకుంటున్నాడు.ధర్మవరం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదిశేషుడుపై ఆశీనుడైనట్లు రూపొందించిన ఈ మట్టి గణపతి ని చూడడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

అంబేద్కర్ భవన నిర్మాణం స్థలం చూపాలని తహసిల్దార్ కు వినతి



మడకశిర సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండలం బిజిహళ్లి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆ కాలనీ యువకులు మంగళవారం తహసిల్దార్ చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ఆర్డిటి భవనం సమీపంలో కలమున్నదని ఆ స్థలంలో అంబేద్కర్ భవనం నిర్మించడానికి తమకు స్థలం కేటాయించాలని కాలనీ యువకులు నరసింహ, వీరేష్, మంజునాథ్, రమేష్ తదితరులు కోరారు.

బహిరంగంగానే మున్సిపాలిటీ స్థలం కబ్జా యత్నం.. పట్టించుకోని అధికారులు !

దాదాపు 4 సెంట్లు ప్రభుత్వ స్థలం ఆక్రమణ ఆరోపణలు...స్థానికుల్లో ఆందోళన

సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని ప్రజల డిమాండ్





ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 15 సీమవార్త సాయంకాలం : ధర్మవరం పట్టణం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని జోగోణికుంట లో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికుల ఆరోపణ.సుమారు నాలుగు మీటర్ల వెడల్పు, 45 మీటర్ల పొడవు (0.4 సెంట్లు)గల మున్సిపాలిటీ స్థలాన్ని తమ సొంతం చేసుకోవాలనే ఉద్దేశంతో కొద్ది రోజుల కిందట ఐరన్ గేటును ఏర్పాటు చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది .ప్రజా అవసరాల కోసం ఉపయోగపడాల్సిన ఈ విలువైన ప్రభుత్వ స్థలము కు ఓ ప్రైవేటు ఆసుపత్రి యజమానులు గేటు ఏర్పాటు చేశారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించుకుంటూ గేట్లు వేస్తున్నా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ధర్మవరం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందన లభించలేదు. కబ్జాకి గురి కాబడిన మున్సిపాలిటీ స్థలంపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక అధికారుల పై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.ఈ అక్రమ ఆక్రమణల వెనుక కొందరు నాయకులు మరియు స్థానిక ప్రైవేట్ వ్యక్తుల హస్తం ఉన్నట్లు స్థానికుల గుసగుసలు.. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఆక్రమణదారులు ఇంతలా తెగబడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీ స్థలానికి వేసిన ఐరన్ గేటును తొలగించి,ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, కబ్జాకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రాయల్ గణపతి కి.. రాయల్స్ పూజలు.

బూదిలి బూడిదగడ్డ పల్లి లో ఘనంగా వినాయక చవితి వేడుకలు.



గోరంట్ల సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలంలోని బూదిలు బూడిది గడ్డపల్లి లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని బలిజ కులస్తులు రాయల్ గణపతి పేరుతో ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపం వద్ద ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తూ కర్ణాటక ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో మండపాన్ని అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూదిలి పురోహితులు శ్రీకంఠం శేఖర్ శర్మ ఆధ్వర్యంలో రాయల్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈ వేడుకల సందర్భంగా గోరంట్ల సిఐ బోయ శేఖర్ ను మండపం నిర్వాహకులు ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఈ ఏడాది సైతం గ్రామంలో బలిజ కుటుంబాలు ప్రత్యేక వినాయకుడిని ఏర్పాటుచేసి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయల్ గణపతి మండపం నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో దందేపల్లి ఆదర్శం.. డీజే లేకుండా సాంప్రదాయబద్ధంగా వేడుక



రొద్దం, సెప్టెంబర్ 15 (సీమ వార్త) సాయంత్రం. మండల పరిధిలోని మారుమూల గ్రామమైన దందేపల్లిలో వినాయక నిమజ్జనం అందరికీ ఆదర్శంగా నిలిచింది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం ఉదయం వినాయకుడిని ప్రతిష్ఠించి, రోజంతా గ్రామస్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, సాయంత్రం సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. ఎలాంటి డీజే హంగామా లేకుండా భక్తి పాటలతో శాంతియుతంగా ఊరేగింపు నిర్వహించడం విశేషం.ఈ పద్ధతి దాదాపు 30 సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఆనవాయితీ అని గ్రామ పెద్దలు, యువత తెలిపారు “స్వామికి ఎన్ని రోజులు పూజ చేసామన్నది ముఖ్యం కాదు, ఎంత భక్తితో చేశామన్నదే ముఖ్యం. ఒక రోజైనా మనస్ఫూర్తిగా పూజిస్తే చాలు. మాలో చాలామంది బయట కంపెనీల్లో పనిచేస్తారు, పెద్దలు వ్యవసాయం పనుల్లో ఉంటారు. అందుకే అందరం కలిసి ఒకే రోజు భక్తిభావంతో పూజించి నిమజ్జనం చేసి మా పనులకు వెళ్తాము. ఇప్పటివరకు మా గ్రామంలో ఎలాంటి గొడవలు రాలేదు, పోలీసులు కూడా మా గ్రామానికి రావాల్సిన అవసరం రాలేదు” అని గ్రామస్థులు తెలిపారు.జనోమవారం రాత్రి నిమజ్జనం అనంతరం నిర్వహించిన లడ్డూ, పూలహారం వేలం పాటలో యువత పోటాపోటీగా పాల్గొన్నారు. ఈ వేలం పాటలో లడ్డూ 6600 రూపాయలు పలికింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి రథోత్సవానికి మొండి బ్రదర్స్ రూ.30 వేల విరాళం

భక్తి కార్యక్రమానికి మొండి మల్లికార్జున, మొండి నాగరాజు చేయూత



డి హిరేహాల్ సెప్టెంబర్ 15 సీమావార్త సాయంకాలం : సోమలాపురం గ్రామంలో తొలిసారిగా నిర్వహించనున్న భవ్యమైన హనుమాన్ జయంతి రథోత్సవానికి గ్రామానికి చెందిన మొండి బ్రదర్స్ మొండి మల్లికార్జున, మొండి నాగరాజు తమ వంతు సహకారంగా రూ.30,000/- విరాళాన్ని అందించారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడంతో పాటు గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో చేపట్టిన రథోత్సవానికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. రాబోయే హనుమాన్ జయంతిని పురస్కరించుకుని సోమలాపురం గ్రామంలో తొలిసారిగా నిర్వహించనున్న రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రథోత్సవ నిర్వహణకు అవసరమైన కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, భక్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ క్రమంలో మొండి మల్లికార్జున, మొండి నాగరాజు రూ.30 వేల విరాళం అందించడం పట్ల రథోత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూతనిస్తూ గ్రామ అభివృద్ధి, ఐక్యత కోసం ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

ఫయాజ్ భాషా ట్రస్ట్ సేవలకు 4 ఏళ్లు పూర్తి

నాలుగేళ్లుగా నిర్విరామంగా ఉచిత వైద్య పరీక్షలు

పేదలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవలు



తాడిపత్రి సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంత్రం: పట్టణంలోని ప్రసాద్ హాస్పిటల్ పక్కన, 12వ వార్డు పడమటి గేరిలో గల హెచ్.ఫయాజ్ భాషా ట్రస్ట్ ల్యాబ్ సేవలు ప్రారంభించి నాలుగేళ్లు పూర్తి చేసుకుని 5వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా సోమవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాషా ఆధ్వర్యంలో ల్యాబ్ సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ల్యాబ్ సిబ్బంది ఫయాజ్ భాషా శుభాకాంక్షలు తెలిపారు.

అతి తక్కువ ఫీజుతో పరీక్షలు.. గర్భిణీలకు పూర్తి ఉచితం

ఈ సందర్భంగా ఫయాజ్ భాషా మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు అతి తక్కువ ధరకే అందిస్తున్నామన్నారు. ల్యాబ్ లో బ్లడ్ షుగర్ (ఆర్బిసి) 50/-, బ్లడ్ యూరియా 80/-, సీరం క్రియాటినిన్ 50/-, లిపిడ్ ప్రొఫైల్ 250/-, థైరాయిడ్ టెస్ట్ 400/-, హెచ్ బిఎ 1సి 350/- కే చేస్తున్నామని, ఇది బయట కార్పొరేట్ ల్యాబ్ లతో పోలిస్తే చాలా తక్కువని తెలిపారు. సాధారణ ప్రజలకు ఎఫ్.బి.ఎస్, పి.పి.బి.ఎస్, బ్లడ్ గ్రూపింగ్, బీపీ, హెచ్.బి పరీక్షలు ఉచితంగా, అలాగే గర్భిణీ స్త్రీలకు సి.బి.సి, బ్లడ్ గ్రూపింగ్ ఉ టైపింగ్, ఆర్.బి.ఎస్, సీరం క్రియాటినిన్, హెచ్.బి.ఎస్.ఏజీ, మూత్ర విశ్లేషణ, విడిఆర్ఎల్ వంటి 11 రకాల పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తున్నామన్నారు. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతోనే నాలుగేళ్లుగా నష్టాన్ని భరించి, లాభాని ఆశించకుండా ఈ ల్యాబ్ ను నడుపుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య సేవలు తీసుకొస్తామని ఫయాజ్ భాషా తెలిపారు. ట్రస్ట్ ద్వారా వైద్య సేవలే కాకుండా టీబీ పేషెంట్లకు నిత్యావసర సరుకులు, మసీదులకు స్టీల్, సిమెంట్, 400 మంది పేదలకు సొంత స్థలంలో ఇంటి పట్టాలు, వార్డుల్లో తాగునీటి కోసం బోర్లు, ట్యాంకులు ఏర్పాటు వంటి సేవలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హొసగుడ్డం గ్రామంలో ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భారీగా పాల్గొన్న గ్రామస్థులు



డి.హీరేహాల్: సెప్టెంబర్ 15 సీమ వార్త సాయంత్రం. మండల పరిధిలోని హొసగుడ్డం గ్రామంలో వినాయక చతుర్థి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.వినాయక చతుర్థి సందర్భంగా గ్రామంలోని యువత, భక్తులు, గ్రామ పెద్దలు కలిసి మండపాన్ని ఏర్పాటు చేసి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పూజారి ఆధ్వర్యంలో గణపతి పూజ, ప్రత్యేక హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు వన్నూరప్ప, తాతప్ప గారి గాదిలింగప్ప, బసక్క గారి హనుమంతప్ప, ఆగులురప్ప, శివకుమార్, ఎర్రిస్వామి, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చతుర్థి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881